# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే

PM ప్రజా ముచ్చట
తెలుగు దిన పత్రిక

విలేకర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు 99086 89674 లో సంప్రదించగలరు

హైదరాబాద్ | మంగళవారం,మే13,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వేల: 1

### భారత్ కొట్టిన దెబ్బకు పాక్ నిరాశా నిస్పృహల్లో

# కూరుకుపోయింది...

- జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- భారత్ కొట్టిన దెబ్బకు పాక్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిందన్న ప్రధాని
- కనీసం పాక్ యుద్ధవిమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితి కల్పించామని వివరణ
- పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు
- కాల్పుల విరమణకు పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది
- ఇక భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,మే12,( ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్–పాకిస్థాన్ వివాదం నేపథ్యంలో నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు భారత్ ఏంచేస్తుందన్నది బాగా అర్థమైందని అన్నారు. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటన్నది ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసిందని తెలిపారు.

**పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు...**

రెండున్నర దశాబ్దాలుగా పాకిస్థాన్ లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టేసింది. భారత్ కు వ్యతిరేకంగా పాక్ గడ్డపై నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రవాద ముఠాల అంతుచూసింది. భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయింది. మన సైన్యం దెబ్బకు పాక్ అచేతనావస్థకు చేరుకుంది. మన దాడులతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన పాక్ చివరికి భారత్ లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది.పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు.






### ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

- నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందన్న సీఎం
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు
- హైదరాబాద్‌లో సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే13,హైదరాబాద్ నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) హబ్‌గా రూపుదిద్దుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నగరంలోని నానక్‌రామ్‌గూడలో ప్రముఖ టెక్నాలజీ సంస్థ సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)–రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు సైతం కీలక కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రగతిశీల విధానాల ఫలితంగా కొత్తగా రూ.3 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి తరలివచ్చాయని, తద్వారా లక్షకు పైగా నూతన ఉద్యోగావకాశాలు కూడా సృష్టించబడ్డాయని వివరించారు.

### నలుగురు ఆర్టీఐ కమిషనర్ల

# నియామకం...

- పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డికి బాధ్యతలు
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం




హైదరాబాద్,మే13 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.


### యుద్ధ విరమణపై పార్లమెంటులో

# చర్చ జరపాలి

- కేంద్ర ప్రభుత్వ యుద్ధ విరమణపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు
- ప్రధాని మోదీ వైఖరిని తప్పుబట్టిన వైనం
- సైనికుల పోరాటం వృధా అయ్యిందని, దేశ సార్వభౌమత్వం ప్రశ్నార్థకమని వ్యాఖ్య



హైదరాబాద్,మే13, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న యుద్ధ విరమణ నిర్ణయంపై, ముఖ్యంగా దానిని ప్రకటించిన తీరుపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. దేశమంతా సైన్యానికి అండగా నిలిచిన కీలక సమయంలో, ఎలాంటి చర్చలు లేకుండా కేవలం 'ఎక్స్' వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యుద్ధ విరమణ చేయడం ఆవేదన కలిగించిందని అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మన సైనికులు ధైర్యసాహసాలతో పోరాడుతున్న వేళ, వారి త్యాగాలు ఒక కొలిక్కి రాకముందే యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేయడం ద్వారా ప్రధాని మోదీ వారి పోరాట స్ఫూర్తిని నీరుగార్చారని ఆరోపించారు.దేశమంతా ముక్తకంఠంతో సైన్యానికి సంఘీభావం ప్రకటించిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణం. ఒక్క ఎక్స్ పోస్టుతో దేశ సార్వభౌమత్వాన్ని ప్రధాని మోదీ ప్రశ్నార్థకంగా మార్చారు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఇందిరాగాంధీ దాయాది దేశం విషయంలో వ్యవహరించినంత సమర్థవంతంగా మోదీ వ్యవహరించలేకపోయారని పొన్నం విమర్శించారు. చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశ్నించిన మోదీ, ఇప్పుడు తాను తీసుకున్న నిర్ణయానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.



# పాకిస్థాన్‌లో భూకంపం..

### రిక్టర్ స్కేల్‌పై 4.6గా తీవ్రత నమోదు

మే12,పొరుగు దేశం పాకిస్థాన్‌లో మరోసారి భూమి కంపించింది. సోమవారం మధ్యాహ్నం భారత కాలమానం ప్రకారం 1:26 గంటలకు పాకిస్థాన్‌లో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 4.6గా నమోదైనట్లు తెలిపింది. తాజా భూకంపం వల్ల ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు ఎటువంటి నివేదికలు అందలేదని అధికారులు పేర్కొన్నారు.గత మూడు రోజుల్లో పాకిస్థాన్‌లో భూమి కంపించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. శనివారం కూడా పాకిస్థాన్‌లో రెండుసార్లు భూకంపాలు సంభవించాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం....

- ప్రయాణికులతో వెళుతున్న వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు
- తొమ్మిది మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి
- మరో 30 మందికి గాయాలు
- రాయ్‌పుర్ - బలోద బజార్ మార్గంలో దుర్ఘటన




ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రాయ్‌పూర్ %-% బలోద బజార్ మార్గంలో ఈ రోజు వేకువజామున జరిగిన ఈ దుర్ఘటనలో 13 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.ప్రయాణికులతో వెళుతున్న వాహనాన్ని అతివేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో తొమ్మిది మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మరో 30 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు.బాధితులు ఓ వివాహ వేడుకకు హాజరై చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్ వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# యుద్ధం అంటే రొమాంటిక్ కాదు



- యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదన్న జనరల్ మనోజ్ నరవణె
- ఎన్నో కుటుంబాలు ప్రియమైన వారిని కోల్పోవాల్సి ఉంటుందని వ్యాఖ్య
- సరిహద్దుల్లో నివసించే వారి పరిస్థితి దారుణంగా ఉంటుందన్న మాజీ ఆర్మీ చీఫ్
- యుద్ధం అనివార్యమైతే తప్ప అది చివరి ప్రత్యామ్నాయంగానే ఉండాలి

న్యూఢిల్లీ,మే12,( భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే రొమాంటిక్ వ్యవహారం కాదని, అదొక బాలీవుడ్ సినిమా అసలే కాదని ఆయన స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణానికి స్వస్తి పలికి, దౌత్య మార్గాల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో జనరల్ నరవణె ప్రసంగించారు.

# తడి లేదు.... పొడి లేదు...

**- పంచాయతీకి ఆదాయం లేదు**
**- అలంకారప్రాయంగా సెరిగేషన్ షెడ్లు**

పెన్ పహాడ్/ ప్రజా ముచ్చట, మే 12:గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుద్ధ్య నియంత్రణ కోసం ప్రతి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రెండు లక్షల 50వేల రూపాయల వ్యయంతో నిర్మించిన సెరిగేషన్ షెడ్లు మండల వ్యాప్తంగా అలంకారప్రాయంగా మారాయి. సంబంధిత శాఖ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీకి ఆదాయం లేకపోగా ప్రతి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సెరిగేషన్ షెడ్లలో తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేసి సేంద్రియ ఎరువులను తయారు చేయాలని ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతుంది. కొన్ని గ్రామాల్లో సెరిగేషన్ షెడ్లు అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారాయని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన షెడ్లలో చెత్త వేయకపోవడంతో మద్యం ప్రియులకు అడ్డాగా మారాయి. కాగా వాటిని పరిరక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని పలు గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. మండలంలో నిర్మించిన కంపోస్టు షెడ్లు ఎక్కడ చూసినా నిరుపయోగంగా ఉన్నాయి. గ్రామంలో విధులు నిర్వహించే పంచాయతీ సెక్రటరీలకు సర్వేల మీద సర్వేలు రావడంతో వారు సర్వేలకే పరిమితమవుతున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామపంచాయతీలలో మురికి కాలువలు నిండిపోయి రోడ్లమీదనే ప్రవహించి, దుర్వాసన వస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఇకనైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీలో సేకరించిన చెత్తను రోడ్ల ప్రక్కన, ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకొని షెడ్ నిర్వహణ చేపట్టాలని, షెడ్ లలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేసి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీ మొక్కలకు అందే విధంగా చూడాలని కోరుతున్నారు.

# భారత్-పాకిస్థాన్ ఘర్షణపై ట్రంప్ వాణిజ్య హెచ్చరిక... అసలు ఆ ప్రస్తావనే లేదా?

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణలు తగ్గినప్పుడే ఆ దేశాలతో వాణిజ్యం సాధ్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. అయితే, ఈ వ్యాఖ్యలకు భిన్నంగా భారత్, అమెరికా మధ్య జరిగిన ఉన్నతస్థాయి అధికారిక చర్చల్లో వాణిజ్యానికి సంబంధించిన ఎలాంటి ప్రస్తావన రాలేదని విశ్వసనీయ వర్గాలు వెల్లడించినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి.సమాచారం ప్రకారం, మే 9వ తేదీన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సంభాషించారు. అదేవిధంగా, అమెరికా సెక్రటరీ మార్కో రూబియో మే 8, 10 తేదీల్లో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తోనూ, మే 10న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోనూ వేర్వేరుగా చర్చలు జరిపారు. ఈ ఉన్నత స్థాయి సమావేశాలన్నింటిలోనూ ప్రధానంగా ప్రాంతీయ పరిస్థితులు, భద్రతా అంశాలపైనే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను, ఘర్షణల పరిష్కారంతో ముడిపెడుతూ ఎలాంటి సంభాషణా జరగలేదని సదరు వర్గాలు



స్పష్టం చేశాయి. ట్రంప్ తన ప్రసంగంలో ఇరుదేశాల మధ్య శాంతి నెలకొంటేనే వాణిజ్యపరమైన అంశాలు ముందుకు సాగుతాయన్న ధోరణిలో మాట్లాడగా, అధికారిక చర్చలు మాత్రం దీనికి పూర్తి భిన్నంగా సాగినట్లు స్పష్టమవుతోంది.భారత్-పాకిస్థాన్ ఘర్షణపై ట్రంప్ వాణిజ్య హెచ్చరిక... అసలు ఆ ప్రస్తావనే లేదా?

# ప్రధాని మోదీ ప్రసంగంపై ఎవరేమన్నారంటే...

ఉగ్రవాదం విషయంలో భారతదేశం అనుసరిస్తున్న కఠిన వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ప్రసంగం ద్వారా ప్రపంచానికి మరోసారి స్పష్టం చేశారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సోమవారం రాత్రి ప్రధాని మోదీ జాతినుద్దేశించి మాట్లాడుతూ, భారత సైన్యం ఉగ్రవాదులను వారి స్థావరాల్లోనే అంతమొందించిన తీరును, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రస్తావించిన నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ చేసిన ప్రసంగం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపడమే కాకుండా, భారతదేశ సైనిక, దౌత్య, నైతిక శక్తిసామర్థ్యాలను కూడా ప్రతిబింబిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపారు. భారత సాయుధ దళాల శౌర్య పరాక్రమాలను చూసి దేశం మొత్తం గర్విస్తోందని, ప్రధాని మోదీ అందిస్తున్న బలమైన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా ప్రధాని మోదీ ప్రసంగంపై స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా దేశ శత్రువులకు వారి హద్దులేమిటో ప్రధాని స్పష్టంగా తెలియజేశారని అన్నారు. ఈ ఆపరేషన్ ద్వారా మన సాయుధ బలగాలు పాకిస్థాన్ పెరట్లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేశాయని అమిత్ షా వివరించారు.మరోవైపు, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రతిపక్షాలు ప్రధాని మోదీకి మద్దతుగా నిలుస్తాయని స్పష్టం చేశారు. అయితే, పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించే ధైర్యాన్ని ప్రధాని



చూపించాలని ఆయన సూచించారు. భారత్-పాకిస్థాన్ వివాదంలో అమెరికా జోక్యం గురించి ప్రధాని తన ప్రసంగంలో ఎందుకు ప్రస్తావించలేదని సిబల్ ప్రశ్నించారు.అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ స్పందిస్తూ, ఉగ్రవాదులను, వారి ఆశ్రయాలను భారత్ సమర్థవంతంగా నాశనం చేస్తోందని అన్నారు. ఉగ్రవాదం, చర్చలు రెండూ ఏకకాలంలో సాగవని ప్రధాని మోదీ కుండబద్దలు కొట్టారని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ మాట్లాడుతూ, ప్రధాని ప్రసంగం ప్రతి భారతీయుడిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదనే సందేశాన్ని దేశం బలంగా పంపిందని తెలిపారు.

# 10 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్న జపాన్ ఎలక్ట్రానిక్ దిగ్గజం పానాసోనిక్!

ప్రముఖ జపనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం పానాసోనిక్ హోల్డింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న వారిలో సుమారు 10,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు (లేఆఫ్) ప్రకటించింది. కంపెనీ లాభదాయకతను పెంచుకోవడం, కార్యకలాపాలను మరింత క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది సంస్థ మొత్తం ఉద్యోగులలో (సుమారు 2,30,000 మంది) దాదాపు 4 శాతానికి సమానం.ఈ ఉద్యోగాల కోతను మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని పానాసోనిక్ లక్ష్యంగా పెట్టుకుంది. జపాన్‌లో 5,000 మంది, విదేశాల్లో మరో 5,000 మంది ఉద్యోగులను తగ్గించనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణ కోసం కంపెనీ సుమారు 896 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనుండగా, దీని ద్వారా 2029 మార్చి నాటికి 2.1 బిలియన్ డాలర్ల అదనపు లాభం ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా సేల్స్, పరోక్ష కార్యకలాపాల (%ఱఅఎఱతీవష్‌ టబఅష్‌ఱశీఅం%) విభాగాల్లో సామర్థ్యాన్ని సమీక్షించిన తర్వాత ఈ కోతలు ఉంటాయని కంపెనీ తెలిపింది. నష్టాల్లో నడుస్తున్న వ్యాపారాలను మూసివేయడం, సైట్ల ఏకీకరణ, జపాన్‌లోని ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ వంటి మార్గాల ద్వారా ఈ తొలగింపులు అమలు చేయనున్నారు.తీవ్రమైన పోటీ నెలకొన్న మార్కెట్‌లో లాభదాయకత పెంచుకోవడానికి ఈ నిర్ణయం తప్పలేదని పానాసోనిక్ సీఈఓ యూకీ కుసుమి గతంలోనే తెలిపారు. ఈ నేపథ్యంలో తన వేతనంలో 40% తిరిగి ఇచ్చేస్తానని ఆయన ప్రకటించడం గమనార్హం. పానాసోనిక్ టీవీలు, రిఫ్రిజిరేటర్లు, మైక్రోవేవ్‌ల వంటి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మార్కెట్ మందగించడం, ప్రత్యర్థులైన హేయర్, మిడియా వంటి సంస్థల నుంచి తీవ్ర పోటీ,ంది.

# ప్రధాని మోదీ ప్రసంగించిన కొద్ది నిమిషాలకే.. సాంబా జిల్లాలో డ్రోన్ల కలకలం

జమ్ముకశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి డ్రోన్ల కదలికలు మరోసారి కలకలం రేపాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే జమ్ములోని సాంబా ప్రాంతంలో అనుమానాస్పద డ్రోన్లు కదలాడాయి. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు మన క్షిపణి రక్షణ వ్యవస్థ ద్వారా ఆ డ్రోన్‌లను కూల్చివేశాయి. ప్రస్తుతం సాంబా సెక్టారులో బ్లాకౌట్ అమలవుతోంది.సోమవారం రాత్రి ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడిన కొద్దిసేపటికే సాంబా సెక్టార్‌లోని సరిహద్దు ప్రాంతంలో ఒకటి కంటే ఎక్కువ డ్రోన్లు కనిపించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. సరిహద్దు భద్రతా దళాలు ఈ డ్రోన్ల కదలికలను గుర్తించాయి. ఈ డ్రోన్ల చొరబాటును ధృవీకరించే వీడియో ఫుటేజ్ కూడా లభ్యమైంది. ఈ ఘటనతో సరిహద్దు వెంబడి నిఘాను మరింత కట్టుదిట్టం చేశారు.గత కొన్నిరోజులుగా పలుమార్లు ఈ ప్రాంతంలో పాకిస్థాన్ వైపు నుంచి డ్రోన్లు ప్రవేశించిన ఘటనలు నమోదయ్యాయి. ఆయుధాలు,



మాదకద్రవ్యాలను జారవిడిచేందుకు, భారత సైనిక స్థావరాలపై నిఘా పెట్టేందుకు పాకిస్థాన్ డ్రోన్లను ఉపయోగిస్తోందని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. సాంబా సెక్టార్‌లో డ్రోన్లను గుర్తించిన వెంటనే భద్రతా బలగాలు అప్రమత్తమై ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయి.

# "ఇది నా ఊరు... ఇది నా బాధ్యత"...


రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలంలో అధికారులతో కలిసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల ఇబ్బందులపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. "ఇది నా ఊరు... ఇది నా బాధ్యత" అంటూ, ప్రజల నుంచి స్వయంగా వినతిపత్రాలు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మనోహర్ మొత్తం 213 అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేస్తూ, సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొల్లిపర మండలానికి చెందిన సిమ్లా నాయక్, దేవి బాయ్ దంపతులు తమకు కొత్త రేషన్ కార్డు (రైస్ కార్డు) మంజూరు చేయాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి, వారికి ఏఏవై (%ూూ్‌%) కార్డు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, తక్షణ సాయంగా ఆ కుటుంబానికి 35 కిలోల బియ్యాన్ని అందజేశారు.ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు కలిపి రైతుల ఖాతాల్లో రూ.12 వేల కోట్ల నగదు జమ చేసినట్లు మంత్రి వెల్లడించారు.కొల్లిపర మండలంలో భూ సర్వేకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, వారం రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, గృహ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు వచ్చే నెలలోపే పొజిషన్ సర్టిఫికెట్లు (పీసీలు) జారీ



చేస్తామని తెలిపారు. తెనాలి నియోజకవర్గంలో రైతుల సౌకర్యార్థం రూ.10 కోట్ల వ్యయంతో డొంక రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. కొల్లిపరలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, పారిశుద్ధ్యం, రహదారుల ఆక్రమణల విషయంలో పౌరులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పదేళ్ల కిందట వేసిన రక్షిత మంచినీటి పైప్‌లైన్లకు మరమ్మతులు చేయించి, ఇంటింటికీ తాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ముఖ్యంగా గంజాయిపై ఉక్కుపాదం మోపాలని పోలీసు అధికారులను మంత్రి ఆదేశించారు.గతంలో తాను స్పీకర్‌గా పనిచేసినప్పుడు ఈ ప్రాంత ప్రజల సమస్యలను 18 రోజుల్లోనే పరిష్కరించిన సందర్భాలను, ఈ ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. అప్పట్లో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వ్యవసాయ యంత్రాలు, ఇళ్ల పట్టాలు, గృహ రుణాలు, పింఛన్లు వంటివి అందించారని తెలిపారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్వీకరించిన అర్జీలన్నింటినీ వారం రోజుల్లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# కోహ్లీ అప్పుడే ముగించాడంటే నమ్మలేకపోతున్నాను: రవిశాస్త్రి

భారత క్రికెట్ జట్టు దిగ్గజ బ్యాటర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు సోమవారం సంచలన ప్రకటన చేశాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో 14 ఏళ్ల పాటు సాగిన తన అద్భుతమైన కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు వెల్లడించాడు. ఈ నిర్ణయంతో భారత క్రికెట్‌లో ఒక శకం ముగిసినట్లయింది.తన టెస్ట్ కెరీర్‌లో మొత్తం 123 మ్యాచ్‌లు ఆడిన విరాట్ కోహ్లీ, 46.85 సగటుతో 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలు ఉన్నాయి. అంతేకాకుండా, భారత టెస్ట్ జట్టుకు 68 మ్యాచ్‌లలో నాయకత్వం వహించి, 40 విజయాలతో దేశంలోనే అత్యంత విజయవంతమైన టెస్ట్ కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు.కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటనపై భారత మాజీ కోచ్ రవిశాస్త్రి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "నువ్వు తప్పుకున్నావంటే నమ్మలేకపోతున్నాను. నువ్వు ఆధునిక క్రికెట్ దిగ్గజానివి. నువ్వు ఆడిన ప్రతీ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్సీలో టెస్ట్ క్రికెట్‌కు గొప్ప





రాయబారిగా నిలిచావు. అందరికీ, ముఖ్యంగా నాకు అందించిన మధుర జ్ఞాపకాలకు ధన్యవాదాలు. వీటిని జీవితాంతం గుర్తుంచుకుంటాను. గో వెల్ ఛాంప్. గాడ్ బ్లెస్" అని శాస్త్రి హృదయపూర్వక సందేశాన్ని పంచుకున్నాడు.

# ఒవైసీ కూడా మద్దతిచ్చారు.. కానీ మోదీ 'ఎక్స్' ద్వారా యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చింది?: తెలంగాణ మంత్రి

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న యుద్ధ విరమణ నిర్ణయంపై, ముఖ్యంగా దానిని ప్రకటించిన తీరుపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. దేశమంతా సైన్యానికి అండగా నిలిచిన కీలక సమయంలో, ఎలాంటి చర్చలు లేకుండా కేవలం 'ఎక్స్' వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యుద్ధ విరమణ చేయడం ఆవేదన కలిగించిందని అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మన సైనికులు ధైర్యసాహసాలతో పోరాడుతున్న వేళ, వారి త్యాగాలు ఒక కొలిక్కి రాకముందే యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేయడం ద్వారా ప్రధాని మోదీ వారి పోరాట స్ఫూర్తిని నీరుగార్చారని ఆరోపించారు."దేశమంతా ముక్తకంఠంతో సైన్యానికి సంఘీభావం ప్రకటించిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణం. ఒక్క ఎక్స్ పోస్టుతో దేశ సార్వభౌమత్వాన్ని ప్రధాని మోదీ ప్రశ్నార్థకంగా మార్చారు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఇందిరాగాంధీ దాయాది దేశం విషయంలో వ్యవహరించినంత సమర్థవంతంగా మోదీ వ్యవహరించలేకపోయారని పొన్నం విమర్శించారు. చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశ్నించిన మోదీ, ఇప్పుడు తాను తీసుకున్న నిర్ణయానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్ఠానం కేంద్ర ప్రభుత్వ చర్యలకు సంపూర్ణ మద్దతు ప్రకటించినప్పటికీ, ఇలాంటి కీలకమైన నిర్ణయాన్ని 'ఎక్స్' వేదికగా ప్రకటించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. యుద్ధ విరమణకు దారితీసిన పరిస్థితులపై పార్లమెంట్ వేదికగా సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఇప్పటికే డిమాండ్ చేస్తున్నారని గుర్తుచేశారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, కేవలం ఒక 'ఎక్స్' సందేశంతో యుద్ధాన్ని ఎందుకు విరమించాల్సి వచ్చిందో ప్రధాని మోదీ దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ కూడా పాకిస్థాన్‌పై చేపట్టే చర్యలకు మద్దతు ప్రకటించిన తరుణంలో, యుద్ధాన్ని ఆపివేయాల్సిన ఆవశ్యకత ఎందుకు వచ్చిందని పొన్నం ప్రశ్నించారు. "దేశవ్యాప్తంగా ఈ నిర్ణయంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒక భారతీయ పౌరుడిగా నేను ప్రధాన మంత్రిని దీనిపై ప్రశ్నిస్తున్నాను" అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సైనికుల త్యాగాలు వృథా కాకూడదని, దేశ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.

# ఏపీలో గెస్ట్ లెక్చరర్లకు శుభవార్త... జీతాలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి పారితోషికాలను గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నాడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు (జీఓ) జారీ చేసింది. పెంచిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.తాజాగా విడుదల చేసిన జీఓ ప్రకారం, గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతం గంటకు చెల్లిస్తున్న రూ.150 పారితోషికాన్ని రూ.375 కు పెంచారు. దీంతో పాటు, నెలకు గరిష్టంగా పొందగల వేతనాన్ని రూ.27,000గా ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 1,177 మంది గెస్ట్ లెక్చరర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనివ్వనుంది.రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, గెస్ట్ లెక్చరర్ల వేతనాల పెంపునకు చొరవ చూపినట్లు




ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా ఉన్న గెస్ట్ లెక్చరర్ల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేతనాల పెంపుదల వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందని, విద్యా బోధన మరింత మెరుగుపడటానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

# గుజరాత్‌లో తెలంగాణ సైబర్ పోలీసుల ఆపరేషన్!

సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు రాష్ట్ర సరిహద్దులు దాటి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. గుజరాత్‌లోని సూరత్‌లో మకాం వేసి మోసాలకు పాల్పడుతున్న 20 మంది సభ్యుల ముఠాను అరెస్టు చేశారు. వివిధ సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో వీరంతా నిందితులుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్టు చేసిన నిందితులను సూరత్ నుంచి హైదరాబాద్‌కు తరలించారు.తెలంగాణ సహా దేశవ్యాప్తంగా అనేక మందిని మోసం చేస్తున్న సైబర్ ముఠాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలో పలు కేసుల్లో నిందితుల జాడ గుజరాత్‌లోని సూరత్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో రెండు ప్రత్యేక బృందాలను సూరత్‌కు పంపించారు. అక్కడ సుమారు పది రోజుల పాటు రహస్యంగా ఆపరేషన్ నిర్వహించి, కీలక సమాచారం సేకరించి 20 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, వ్యాపారులు, డీసీబీ బ్యాంకుకు చెందిన వాపి బ్రాంచ్ రిలేషన్‌షిప్ మేనేజర్ కూడా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరంతా పెట్టుబడుల పేరుతో ఆశ చూపడం, పార్ట్ టైం ఉద్యోగాల ఎర వేయడం వంటి పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని అధికారులు తెలిపారు. ఈ ముఠా సభ్యులపై



కేవలం తెలంగాణలోనే సుమారు 60 కేసులు నమోదై ఉండగా, దేశవ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో 515కు పైగా కేసులు ఉన్నట్లు వెల్లడైంది.నిందితుల నుంచి 20 మొబైల్ ఫోన్లు, 28 సిమ్‌కార్డులు, 4 ఏటీఎం కార్డులు, 5 చెక్కు పుస్తకాలు, 2 రబ్బరు స్టాంపులతో పాటు నేరాలకు ఉపయోగించిన ఇతర పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా కార్యకలాపాలు, బాధితుల సంఖ్యపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్య.. ఈటల రాజేందర్‌పై విరుచుకుపడిన జగ్గారెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈటల వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు. 'రండ' అనే పదానికి అర్థం ఏమిటో స్పష్టం చేయాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఆ పదానికి అర్థం చెబితే, దానికి తగిన సమాధానం తాను ఇస్తానని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించినా, కాంగ్రెస్ పార్టీని విమర్శించినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పనికిమాలిన మాటకు స్పందించాల్సిన అవసరం తమకు లేదన్నారు. తన రాజకీయ అనుభవాన్ని గుర్తు చేస్తూ, తాను 19 ఏళ్లకే కౌన్సిలర్‌గా ఎన్నికైనప్పుడు ఈటల రాజేందర్ ఇంకా చదువుకుంటున్నారని పేర్కొన్నారు. "మీ వ్యక్తిత్వం ఎంత? మీకు మీరే ఎక్కువగా ఊహించుకోవద్దు. అంత అవసరం లేదు" అంటూ ఈటలకు హితవు పలికారు.తాను మంచివారికి మంచివాడినని, రౌడీలకు రౌడీనని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ పార్టీ స్థాపించకపోయి ఉంటే ఈటల రాజేందర్ అనే వ్యక్తే ఉండేవారు కాదని, ఎవరో పుణ్యమా అని ఆయన నాయకుడు అయ్యారని ఎద్దేవా చేశారు. "మీకే అంత ఉంటే, మాకు ఎంత ఉండాలి? మీరు ఒక్క తిట్టు తిడితే, మేము వంద తిడతాం.



నియంత్రణలో ఉండి పరువు దక్కించుకోండి" అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రతో పోలిస్తే ఈటల వయసు చాలా తక్కువని, పార్టీకి మునిమనవడి లాంటి వారని అన్నారు. తన గురించి పూర్తిగా తెలియాలంటే బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, వెంకయ్య నాయుడులను అడగాలని సూచించారు.ఈటల తనకంటే చాలా చిన్నవారని జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో ఈటల పెద్ద సమస్యగా తయారయ్యారని, అందుకే కేసీఆర్ ఆయన్ను పార్టీ నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. తాను ఈటల మాదిరి 'హైబ్రిడ్' రకం కాదని, తాను 'నాటు' రకం అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# మే 14 నుంచి శ్రీనగర్ నుంచి హజ్ యాత్రకు విమానాల పునరుద్ధరణ

భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో గత ఆరు రోజులుగా మూతపడిన శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన సర్వీసులు మంగళవారం (మే 14) నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో ప్రయాణికులతో పాటు, హజ్ యాత్రకు సిద్ధమైన యాత్రికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా, భారత బలగాలు మే 7న పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో, ముందు జాగ్రత్త చర్యగా మే 7వ తేదీ నుంచి శ్రీనగర్ విమానాశ్రయంలో పౌర విమానయాన కార్యకలాపాలను నిలిపివేశారు.ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు సరిహద్దు ప్రాంతాల్లో ఎటువంటి అసాధారణ కార్యకలాపాలు జరగలేదని భారత వైమానిక దళం (%×ూఖీ%) ధృవీకరించడంతో విమానాశ్రయాన్ని తిరిగి తెరవాలని అధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, ఉత్తర మరియు పశ్చిమ భారతదేశంలోని 32 విమానాశ్రయాలను పౌర విమానాల రాకపోకల కోసం తిరిగి తెరుస్తున్నట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ూూ×%) సోమవారం నోటీసులు (%చీూూవీం%) జారీ చేసింది. అంతర్జాతీయ విమాన మార్గాల పునఃప్రారంభానికి కూడా ప్రత్యేక నోటీసు విడుదల చేశారు."శ్రీనగర్ విమానాశ్రయంలో రేపటి నుంచి విమాన సర్వీసులు నడుస్తాయి. ఈ విషయాన్ని ఇప్పటికే విమానయాన సంస్థలకు తెలియజేశాం" అని శ్రీనగర్ విమానాశ్రయ డైరెక్టర్ జావేద్ అంజుమ్ తెలిపారు. విమానాశ్రయం నేటి నుంచే కార్యకలాపాలు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, విమానయాన సంస్థలకు తమ విమానాలను, ప్రయాణికులను సిద్ధం చేసుకోవడానికి కొంత సమయం అవసరమని, అందుకే మంగళవారం నుంచి సర్వీసులు ప్రారంభిస్తున్నారని ఆయన



వివరించారు.విమానాశ్రయం మూసివేత కారణంగా జమ్మూ కశ్మీర్ నుంచి హజ్ యాత్రకు వెళ్లాల్సిన యాత్రికుల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. 2025 వార్షిక హజ్ యాత్ర కోసం జమ్మూ కాశ్మీర్ నుంచి 178 మంది యాత్రికులతో కూడిన మొదటి బృందం మే 4న సౌదీ అరేబియాకు బయలుదేరింది. ఆ తర్వాత విమానాశ్రయం మూసివేయడంతో, మే 7 నుంచి 12వ తేదీ మధ్య బయలుదేరాల్సిన ఏడు హజ్ విమానాలను అధికారులు రద్దు చేయాల్సి వచ్చింది.హజ్ విమానాల పునఃప్రారంభంపై జమ్మూ కాశ్మీర్ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షుజాత్ అహ్మద్ ఖురేషీ స్పందిస్తూ, "షెడ్యూల్ ప్రకారం మే 14 (మంగళవారం) నుంచి హజ్ విమానాలు తిరిగి ప్రారంభమవుతాయి. మే 14, 15 తేదీలలో షెడ్యూల్ ప్రకారం మూడు విమానాలు నడుస్తాయి. గతంలో రద్దయిన ఏడు విమానాల కోసం త్వరలోనే కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తాం" అని తెలిపారు.ఈ సంవత్సరం జమ్మూ కాశ్మీర్ నుంచి 3,622 మంది, లడఖ్ నుంచి 242 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళుతున్నారు. మే 4 నుంచి 15వ తేదీ మధ్య శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మొత్తం 11 హజ్ విమానాలను నడపాలని మొదట షెడ్యూల్ చేశారు. తాజా నిర్ణయంతో యాత్రికుల ప్రయాణాలకు మార్గం సుగమమైంది.

# పాక్ వేటిని చూసుకుని గర్వించిందో...

## -భారత్ వాటిని దారుణంగా దెబ్బతీసింది: ప్రధాని

మోదీప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్-పాకిస్థాన్ వివాదం నేపథ్యంలో నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు భారత్ ఏంచేస్తుందన్నది బాగా అర్థమైందని అన్నారు. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటన్నది ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసిందని తెలిపారు. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదురెండున్నర దశాబ్దాలుగా పాకిస్థాన్ లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టేసింది. భారత్ కు వ్యతిరేకంగా పాక్ గడ్డపై నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రవాద ముఠాల అంతుచూసింది. భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయింది. మన సైన్యం దెబ్బకు పాక్ అచేతనావస్థకు చేరుకుంది. మన దాడులతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన పాక్ చివరికి భారత్ లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు. సరిహద్దులు దాటకుండానే వాటిని మన గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. అంతేకాదు, పాక్ రక్షణ వ్యవస్థలను మన మిస్సైళ్లు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే క్షిపణులు, రక్షణ వ్యవస్థలను భారత్ నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత క్షిపణులు విధ్వంసం సృష్టించాయి. కాల్పుల విరమణకు పాక్ ప్రపంచ దేశాలను వేడుకుందిఉగ్రవాద శిబిరాలపై భారత క్షిపణులు, డ్రోన్లు కచ్చితత్వంతో కూడిన దాడులు చేశాయి. సాంకేతిక యుద్ధంలో భారత్ ఆయుధ సంపత్తిని ప్రదర్శించడమే కాదు, పరిణతితో వ్యవహరించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో, ఎంత శక్తిమంతమైనవో భారత్ ప్రదర్శించింది. కనీసం




పాక్ యుద్ధ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ కల్పించింది. పాక్ మళ్లీ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా భారత్ బుద్ధి చెప్పింది. భారత్ దాడులతో బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్... కాల్పుల విరమణకు ప్రపంచం దేశాలను వేడుకుంది. పాక్ డీజీఎంఓ కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇంకోసారి పాక్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా చావుదెబ్బ కొట్టేందుకు భారత్ దళాలు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రయిక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్... ఉగ్రవాదంపై భారత్ వైఖరిని స్పష్టంగా చెప్పాయి. ఇక భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయిఈ యుగం యుద్ధాలది కాదు, ఉగ్రవాదానిది అంతకంటే కాదు. కానీ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకు భారత్ వెనుకాడదన్న స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా పంపించాం. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ భారత్ వదిలిపెట్టదు. పాకిస్థాన్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంత తానుగా నిర్మూలించాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకకాలంలో ఉండవు. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. అణ్వాయుధాలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదాన్ని పెంచి ప్రోత్సహిస్తూ పాక్ చేసే బెదిరింపులను ఇక సహించేదిలేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే భారత్ చూస్తూ ఊరుకోదు" అని మోదీ స్పష్టం చేశారు.

# ఏం చెప్పి భారత్-పాక్ లను బుజ్జగించాడో వెల్లడించిన ట్రంప్!

భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో, ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందంటూ మొట్టమొదట ప్రకటించిన వ్యక్తి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఆ రెండు అణ్వస్త్ర దేశాలను తాను ఎలా ఒప్పించానన్నది ట్రంప్ తాజాగా వెల్లడించారు. వాణిజ్య ఒప్పందాలను ఒక దౌత్య సాధనంగా ఉపయోగించి ఈ ఘర్షణను నివారించగలిగానని ట్రంప్ పేర్కొన్నారు. ఎందుకిలా ఘర్షణ పడతారు... మీతో వాణిజ్యానికి అమెరికా సిద్ధంగా ఉంది... మీరు శాంతించండి... మీతో మేం బోలెడెన్ని వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటాం అని భారత్, పాక్ వర్గాలకు చెప్పామని వివరించారు."నా పరిపాలన హయాంలో, అణ్వాయుధాలు కలిగిన రెండు దేశాలైన భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించాం" అని ఆయన తెలిపారు. ఆ సమయంలో పరిస్థితి అత్యంత తీవ్రంగా ఉందని, ఇరు దేశాలు భీకరంగా పోరాడుకునే స్థితిలో ఉన్నాయని ట్రంప్ వివరించారు.ఈ సంక్షోభ సమయంలో ఇరు దేశాల నాయకత్వాల గురించి ప్రస్తావిస్తూ, "భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల



నాయకత్వాలు శక్తిమంతమైనవి, దృఢంగా నిలబడ్డాయి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య శత్రుత్వాన్ని చల్లార్చడానికి వాణిజ్యాన్ని ఒక దౌత్య వ్యూహంగా ఉపయోగించినట్లు ఆయన తెలిపారు. ఈ జోక్యం ద్వారా లక్షలాది మంది ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్న అణు సంఘర్షణను తాము ఆపగలిగామని ట్రంప్ ముగించారు.

# మే 13 నుంచి బీజేపీ తిరంగా యాత్ర

భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైన నేపథ్యంలో, బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 'తిరంగా యాత్ర' పేరుతో భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. మే 13న ప్రారంభం కానున్న ఈ యాత్ర, 11 రోజుల పాటు అంటే మే 23 వరకు కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వ పటిమతో పాటు, భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలను, పరాక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే ఈ 'తిరంగా యాత్ర' యొక్క ముఖ్య ఉద్దేశమని బీజేపీ నేతలు పేర్కొన్నారు.ఈ యాత్ర నిర్వహణ, ప్రణాళికపై చర్చించేందుకు బీజేపీ అగ్రనాయకత్వం వరుస సమావేశాలు నిర్వహించింది. ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమయ్యారు. అనంతరం సోమవారం నాడు నడ్డా.. పార్టీ నేతలు తరుణ్ చుగ్, వినోద్ తావ్డే, దుశ్యంత్ గౌతమ్‌లతో మరోసారి సమావేశమై యాత్రకు సంబంధించిన తుది ప్రణాళికను ఖరారు చేశారు.దేశవ్యాప్తంగా జరగనున్న ఈ 'తిరంగా యాత్ర'లో సమాజంలోని పలువురు ప్రముఖులతో పాటు, పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేయాలని బీజేపీ భావిస్తోంది.

# హాట్‌లైన్ చర్చలు... సింధు జలాలపై మాట్లాడేందుకు పాక్‌కు అవకాశమివ్వని భారత్!

భారత్, పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) మధ్య హాట్ లైన్ చర్చలు ముగిశాయి. కాల్పుల విరమణ, సైనిక చర్యల నిలుపుదల ఒప్పందాన్ని కొనసాగించడంపై ఇరు దేశాల డీజీఎంఓలు ఈ సందర్భంగా చర్చించారని సమాచారం. అయితే, ఈ చర్చల్లో సింధు నదీ జలాల ఒప్పందం ప్రస్తావనకు రాలేదని తెలుస్తోంది.చర్చల్లో భాగంగా ఈ ఒప్పందం రద్దు అంశాన్ని లేవనెత్తాలని పాకిస్థాన్ ప్రయత్నించినప్పటికీ, అందుకు అవకాశం లభించలేదని జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దుల్లో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు ఉద్దేశించిన అవగాహనపైనే ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.మరోవైపు, భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయంగా భద్రతా పరమైన సంసిద్ధతపై దృష్టి సారించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, నేడు ముంబైలోని తన అధికారిక నివాసం 'వర్ష'లో కీలక ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి భారత సైన్యం, నౌకాదళం, వాయుసేనకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో, ముఖ్యంగా తీర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సమీక్షించారని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితులపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని రాజకీయ పార్టీల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ఆ లేఖలో కోరారు. ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేసేందుకు ప్రధానిగా మోదీ వ్యక్తిగతంగా ఈ సమావేశంలో పాల్గొనాలని కూడా ఎంఏ బేబీ విజ్ఞప్తి చేశారు.

